మీ ఆత్మీయులలో... స్నేహితులలో... సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY, VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

# విజయభాను

45 వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 08-04-2022 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 171 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# వలంటీర్ల మహా సైన్యానికి సెల్యూట్


- లంచాలకు తావులేని వ్యవస్థ తీసుకురావాలనేది మా సంకల్పం
- రాష్ట్రంలోని వలంటీర్ వ్యవస్థ వైపు దేశం మొత్తం చూడడం గర్వంగా ఉంది

**ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి**




నరసరావుపేట: వలంటీర్లకు వందనం. వలంటీర్ల మహా సైన్యానికి సెల్యూట్ చేస్తున్నా. దేశం మొత్తం మనవైపు చూసేలా వలంటీర్ల వ్యవస్థ సీఎం జగన్. రాష్ట్రంలో 2లక్షల 60వేలకు మందికి పైగా వలంటీర్లు ఉన్నారు. లంచాలకు తావులేని వ్యవస్థ తీసుకురావాలనేది మా సంకల్పం. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా పాలన. ఏ పథకమైనా వివక్షకు తావు లేకుండా వలంటీర్లు సేవలు. వలంటీర్లు చేస్తున్నది ఉద్యోగం కాదు.. గొప్ప సేవ. రావిపాడు గ్రామ వలంటీర్ రజిత ప్రసంగం. వలంటీర్లు అందరి తరపున సీఎం

తరువాయి 2లో..




## వాలంటీర్ల సేవలు అమోఘం

**- నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున**




విశాఖపట్నం,(విజయభాను న్యూస్) : వాలంటీర్ల సేవలు అమోఘమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె గురజాడ కళాక్షేత్రంలో జరిగిన గ్రామ, వార్డు వాలంటీర్ల పురస్కార సన్మానసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నరసన్నపేట జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయాల వాలంటీర్ల సేవలకు పురస్కార సభలో టెలివిజన్ ద్వారా వీక్షించిన అనంతరం, జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మన జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న "గ్రామ స్వరాజ్" సుపరి పాలనను అందించేందుకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ వై.ఎస్. జగన్మోహన రెడ్డి గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను స్థాపించి, ప్రజలకు అనేక సేవలు, సంక్షేమ పథకాలు కుల, మత, లింగ మరియు రాజకీయ ప్రమేయం లేకుండా

తరువాయి 2లో..

## రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని స్వాగతం పలికిన కెకె. రాజు



విశాఖ చేరుకున్న రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి ని విశాఖ విమానాశ్రయంలో గురువారం విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె.రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు పుష్పగుచ్ఛం అందజేసి సాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.

## ముగిసిన ఏపీ కేబినెట్..

### 24 మంది మంత్రుల రాజీనామా



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో 36 అంశాలపై మంత్రివర్గం చర్చించింది. మంత్రివర్గ సమావేశం ముగిసిన వెంటనే 24 మంది మంత్రులు తమ రాజీనామా లేఖలను సీఎంకు అందజేసినట్టు సమాచారం. మరోవైపు ఈ నెల 11న కొత్త మంత్రిమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సచివాలయంలోని రెండో బ్లాక్ ఎదుట ప్రమాణ స్వీకార వేదికను నిర్మించాలని నిర్ణయించారు.

**ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు**

ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం మంత్రి పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. కేబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వివరించారు. మంత్రి హోదాలో ఇదే చివరి ప్రెస్‌మీట్ కావడంతో పేర్ని నాని కొంత ఉద్విగ్నంగా మాట్లాడారు. మూడేళ్ల పదవీ కాలంలో తనకు ఎదురైన అనుభవాలను మీడియా ప్రతినిధులతో పంచుకున్నారు. నవరత్నాలు అమల్లో భాగంగా 'సున్నా వడ్డీ' పథకం

తరువాయి 2లో..

## భద్రాద్రి సీతారాముల కళ్యాణ మహోత్సవానికి చేనేత పట్టు వస్త్రాలు

భద్రాచలం: భద్రాద్రి సీతారాముల కళ్యాణ మహోత్సవానికి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మొదటి సారి చేనేత పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు. ఇందు కోసం హైదరాబాద్ నుంచి మగ్గాల్ని తెచ్చి రామదాసు ధ్యాన మందిరంలో పోచంపల్లి పట్టు వస్త్రాల్ని నేస్తున్నారు. సికింద్రాబాద్ గణేశ్ ఆలయ ఛైర్మన్, పద్మశాలిసంఘ రాష్ట్ర కార్యదర్శి జయరాజు ఆధ్వర్యంలో కళాకారులు రాపోలు గణేశ్, కరుణాకర్, శ్రీనివాస్ మహా మరికొందరు నిష్టతో పనిచేస్తున్నారు. సీతమ్మకు చీర, జాకెట్టు, రామలక్ష్మణులకు పంచె, కండువాలను 4,600 పట్టు పోగులతో తయారు చేస్తున్నారు. పసుపు, నీలం, గులాబీ తదితర రంగుల్లో రెండు కిలోల బరువుతో నేసే వస్త్రాల్నిశ్రీరామ నవమి రోజున దేవతామూర్తులకు అలంకరించనున్నారు. ఇందులో వందకు పైగా డిజైన్లను ఉపయోగిస్తున్నారు.




Star Facilities with Economic Price
@999/-



Centrally located with good hospitality

- 32" LED TV with USB drive
- E-Safe Locker
- Coffee / Tea Maker
- WIFI Internet
- 24 Hrs running hot/cold water
- Lift facility
- Standby Generator
- Complimentary Mineral Water Bottle

Hotel VB Grand
9-3-17, Beside NH-5, Opp. Automotive Manufacturers, Pithapuram Colony, Visakhapatnam-3
Cell : 07680-995759, 0891-2750555

## నేడు విజయసాయి రెడ్డి ప్రజా దర్బార్

### - నేరుగా ఫిర్యాదులు వినతులు స్వీకరణ

సీతమ్మధార (విజయభాను న్యూస్) : రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ కార్యదర్శి, వైయస్సార్ పార్టీ అనుబంధ విభాగాల రాష్ట్ర ఇన్చార్జ్ వి. విజయసాయిరెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజాదర్బార్ " స్థానిక సీతమ్మదార క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహిస్తున్నామని మిడియా విభాగం ఎం.పి. విజయసాయిరెడ్డి కార్యలయం నుండి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఇందుకు సంబంధించి ఎంపీ విజయసాయిరెడ్డి గురువారం సాయంత్రం నగరానికి చేరుకొని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శుక్రవారం నిర్వహించనున్న ప్రజాదర్బార్ లో ఎంపీ విజయసాయిరెడ్డి వినతులు, ఫిర్యాదులు స్వీకరిస్తారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు వినియోగించుకోవలసిందిగా పేర్కొన్నారు.



*విశాఖపట్నం విచ్చేసిన రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డికి విమానాశ్రయంలో పుష్పగుచ్ఛం అందజేసి సాలువాతో సత్కరించి స్వాగతం పలికిన జీవీఎంసీ కార్పొరేటర్ లు 14 వార్డు కశారి అనిల్ కుమార్ రాజు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్రావు (49 వార్డు) పార్టీ యువజన విభాగం నాయుకులు నంబాల రాజేష్ కుమార్ తదతరులు.*

# 2వ జోన్ లో బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో దిగువ తెలిపిన దుకాణాలకు, కళ్యాణమండపంలకు తేది.08-04-2022 (శుక్రవారం) ఉదయం 11.00 గంటలకు జోన్-2 జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలంపాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ బి. రాము ఒక ప్రకటనలో తెలిపారు. 9వ వార్డు కైలాసగిరి రోడ్డు వద్ద ఉన్న దుకాణం నెంబర్ 6, 13వ వార్డులో ఆరిలోవ నందు ముడసర్లోవ పార్క్ లో క్యాంటీన్, ఐస్ క్రీమ్ తోపుడు బళ్ళు, ముడసర్లోవ పార్కు, మిదిలాపురి ఉడా కోలనీ వద్ద ఫలసాయంనకు, అరిలోవా లాస్ట్ బస్ స్టాప్ నందు కళ్యాణమండపం, 7వ వార్డులో మధురవాడ పీవీ నరసింహారావు కళ్యాణమండపం, 5వ వార్డు మారికవలస నందు ఆర్.జి.కె కళ్యాణమండపంనకు బహిరంగ వేలం నిర్వహించబడుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకై జోన్-2 జోనల్ కార్యాలయంలో పర్యవేక్షక అధికారిని సంప్రదించగలరు అని తెలియజేయడమైనది.

## ఎంపి మాధవిని ఘన సత్కారం



కొయ్యూరు విజయభాను న్యూస్ : ఇటీవల కేంద్ర కాఫీ బోర్డు సభ్యులుగా నియమితులైన అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవిని ఢిల్లీలోని వైసిపి కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ మిధున్‌రెడ్డి అధ్యక్షతన సహచార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ, రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు శాలువతో సత్కరించారు.

## విద్యుత్ కోతలుపై అర్ ఇసియస్ అపీసు వద్ద దర్నా



పరవాడ విజయభాను న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కోతలతో ప్రజల జీవితాలతో చెలగాటమాడుతోందని మండిపడుతూ సిఐటియు ఆధ్వర్యంలో పరవాడ ఆర్ ఇ సి ఎస్ విద్యుత్ సెక్షన్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ ధర్నాను ఉద్దేశించి సి ఐ టి యు జిల్లా కార్యదర్శి గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యుత్ కోతలతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని రోజుకి 8 గంటల నుండి 12:00 నిరంతరాయంగా విద్యుత్ కోతలు చేస్తున్నారని దీనివల్ల దోమలతో ప్రజలు కంటి నిండా నిద్ర లేకుండా ఉదయం కూలి పని కూడా పరిస్థితులు ఏర్పడుతున్నాయి అన్నాయు. వైఎస్సార్ ప్రభుత్వం తమ విధానాలను మార్చుకొని నిరంతరం విద్యుత్ ప్రజలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 20 20 నూతన విద్యుత్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు నిరంతరం విద్యుత్ ఇవ్వని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన ప్రజాగ్రహాన్ని ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మంగళ శీను, గొర్ల శ్రీను, కె . సూర్య అప్పారావు, రాము, రమేష్, లక్షణరావు, చిన్నప్ప రావు తదితరులు పాల్గొన్నారు.

## చలో ఐటిడిఎ ధర్నాను జయప్రదం చేయాలి



అనంతగిరి, విజయభాను న్యూస్ : అనంతగిరి మండలంలో గిరిజన సంఘం కార్యాలయలో భాషా వాలింటీర్ల రెన్యూవల్ చేసి పరిష్కారం చెయ్యాలని రేపు జరిగే చలో ఐటిడిఎ ధర్నాను జయప్రదం చేయాలని సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భాషా వాలీంటర్ల సంఘం నాయకులు, భాష వాలీంటర్లజిల్లా అధ్యక్షులు పాంగి.కుమారి,కోశాధికారి,మర్రి.చిట్టిబాబు లు మాట్లాడుతూ పాడేరు ఐటిడిఎ ప్రోజెక్టు ఏజెన్సీ 11 మండలాల్లో 708 మంది మాతృభాష వాలింటీర్లు కొండ,కువీ,ఒరియా అనేక గిరిజన భాషల్లో ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్న వాలంటీర్లను రెన్యూవల్ చేసి కొనసాగించకుండ ఐటిడిఎ ప్రోజెక్టు అధికారి నిలుపుదల చేయడం. గిరిజన నిరుద్యోగులకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. అలాగే ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేని చోట బాష వాలంటీర్లు విద్యభోధన అందించే వారు విద్యాప్రమాణాలు, మెరుగైన విద్యను అందించే వారు.భాష వాలంటీర్ల ను రెన్యూవల్ చెయకపోవడం వలన విద్యప్రమాణాలుదెబ్బతింటున్నాయి.వెంటనే రెన్యూవల్ చేసి విధుల్లో తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాతృభాష వాలింటిర్లు జన్ని.రాజు,నరాజీ. జ్యోతి, ప్రతినిధులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ నిర్ణయం చారిత్రాత్మకం

**- మాడుగుల జనసేన నాయకులు గుమ్మడి శ్రీరామ్**




దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో కౌలు రైతులు కుటుంబాలను ఆదుకోవడం కోసం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనదని మాడుగుల నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు గుమ్మడి శ్రీరామ్ అన్నారు. పంట పండించి అన్నం పెట్టే రైతుకు గిట్టుబాటు ధర రాక ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను పార్టీ తరపున ఆదుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రం దేవరాపల్లిలో గురువారం వినూత్న కార్యక్రమం నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, పవన్కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడు తీసుకోలేని చారిత్రాత్మక నిర్ణయం పవన్ కళ్యాణ్ తీసుకోవడం ఈ రాష్ట్ర రైతుల అదృష్టమన్నారు. సుమారు ఐదు కోట్ల రూపాయలు వెచ్చించి, చనిపోయిన ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున అందజేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో కాబోయే సీఎం పవన్ కళ్యాణ్ అని శ్రీరామ్ అభిప్రాయపడ్డారు. పల్లెపల్లెకు జనసేన కార్యక్రమంలో భాగంగా మాడుగుల నియోజకవర్గంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గొర్లె నాయుడు, టి. అప్పలనాయుడు, దేవర అక్కు నాయుడు, దేవర సూరిబాబు, తమరాన నాయుడు, సిరికి శ్రీను, తమరాన సూరిబాబు, నాగరాజు,లెక్కల వెంకటేష్, బొడ్డు అర్జున తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు ప్రమాణ స్వీకారం



మధురవాడ : సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా సీనియర్ వైసీపీ నేత పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు గురువారం ప్రమాణ స్వీకారం చేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రముఖ దేవస్థానంలలో ఒకటైన విశాఖపట్నం సింహాచలం దేవస్థానం పాలక మండలిని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మంగళవారం విడుదల చేసారు, అందులో భాగంగా పాలక మండలి సభ్యులుగా మధురవాడ చంద్రంపాలెం గ్రామానికి చెందిన నగరాలు కులానికి చెందిన పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడుకి అవకాశం కల్పించారు, ఈ సందర్భంగా శ్రీ వరహా నృసింహస్వామి ఆలయ మండపంలో కృష్ణమూర్తి పాత్రుడు తో దేవస్థానం ఇఓ సూర్యకళ గారు ప్రమాణ స్వీకారం చేయించారు,

ఈ సందర్భంగా కృష్ణమూర్తి పాత్రుడు మాట్లాడుతూ నాకు సింహాచలం అప్పన్న స్వామికి సేవ చేసే భాగ్యం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి గారికి, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారికి, ఉత్తరాంధ్ర ఇన్చార్జి వి. విజయసాయి రెడ్డి గారికి, మిగతా ప్రజాప్రతినిధులకు, మధురవాడ ప్రాంత వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేశారు, అలాగే సింహాచలం దేవస్థానం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి పాత్రుడు కుటుంబ సభ్యులు, మరియు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు పిళ్లా సూరిబాబు, పీస రామారావు, గరె రమణ, పిళ్లా అప్పన్న తదితరులు పాల్గున్నారు.

మొదటి పేజీ తరువాయి

## వలంటీర్ల మహా సైన్యానికి సెల్యూట్

అర్హులైన ప్రతీ పేదవాని వద్దకు అందాలనే ఉద్దేశ్యంతో, సచివాలయ స్థాయిలో కార్యదర్శులు, వాలంటీర్లను ఏర్పాటు చేసి మంచి పరిపాలన అందిస్తున్నందుకు, రాష్ట్ర ముఖ్యమంత్రి మన జగనన్నకు ముందుగా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ గ్రామ, వార్డు వాలంటీరల ప్రాథమిక లక్ష్యం సచివాలయాలను బలోపేతం చేయడం, నగర పౌరులకు మెరుగైన సేవలు అందించడం, పరిపాలనలో పారదర్శకతకు తోడ్పాటు అందించడం, పౌరులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ప్రజలకు తెలియపరచి, వారిని చైతన్యవంతులుగా చేయడమే కాక అర్హులైన పేద ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు నేరుగా వారి ఇంటికి వెళ్లి అందించడం కొరకు ప్రభుత్వం మంచి ఆలోచనతో ఈ సచివాలయ వ్యవస్థను స్థాపించి, తద్వారా వాటి ఫలితాలను, ప్రజల మన్ననలను పొందుతుందన్నారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా 15004 సచివాలయాలు ద్వారా ప్రజలకు సేవలు అందిస్తుందని, గ్రామీణ ప్రాంతంలో ప్రతి రెండు వేల జనాభాకు, పట్టణ ప్రాంతంలో నాలుగు వేల జనాభాకు ఒక సచివాలయాన్ని స్థాపించడం జరిగింది. ప్రతి సచివాలయంలో 10 నుండి 11 మంది కార్యదర్శులు విధులు నిర్వహిస్తారని, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి సంచలనాత్మకమైన నిర్ణయం తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాల ను స్థాపించి, తద్వారా 1.34లక్షల కార్యదర్శులకు ఉద్యోగం కల్పించి, వీరి సేవలను ప్రజల వద్దకు నేరుగా తీసుకెళ్లేందుకు ప్రతి 50 నుండి 100 కుటుంబాలకు ఒక వాలంటరీను కేటాయించి, ప్రభుత్వ సేవలు వీరి ద్వారా నేరుగా ప్రజలకు అందించడం జరుగుతుందని, నేడు ఈ సచివాలయాలలో 543పైనే సేవలు నేరుగా ప్రజలకు అందుతున్నాయని అన్నారు. మన జివిఎంసి పరిధిలో ఎనిమిది జోన్లలో 572 సచివాలయాలు ఏర్పాటు చేయడమైనదని, వీటి ద్వారా 10,033 మంది వాలంటీర్లు సేవా దృక్పథంతో ప్రజలకు సేవలు అందిస్తున్నారు. వీరి సేవలను గుర్తించిన ప్రభుత్వం "సేవా మిత్ర", "సేవా రత్న", "సేవా వజ్ర" అనే పేర్లతో వీరిని గుర్తించబడడం జరిగింది. "సేవా మిత్ర" అవార్డు కింద రూ.10,000/-ల రివార్డుతో పాటు, ఒక ప్రశంశాపత్రం, బ్యాడ్జి, శాలువాతో సత్కరించడం జరుగుతుంది. "సేవా రత్న", "సేవా వజ్ర" అవార్డులకు రూ. 20,000/-, రూ.30,000/-ల రివార్డుతో పాటు వీరిని సత్కరించడం జరుగుతుంది. మన నగరంలో గత సంవత్సరం "సేవా మిత్ర" అవార్డులు 7854 మంది వాలంటీర్లు ఎంపిక కాగా, ఈ ఏడాది 9100 మందికి ఇవ్వడం జరుగుతుంది. "సేవా రత్న" అవార్డులు గత ఏడాది 10 మంది ఎంపిక కాగా, ఈ ఏడాది 96 మందికి ఇవ్వడం జరుగుతుంది. "సేవా వజ్ర" అవార్డులు కింద గత ఏడాది 21 మంది ఎంపిక కాగా ఈ ఏడాది 31 మందిని సత్కరించడం జరుగుతుందని మరియు వాలంటీర్ల సేవలను మనం మరువలేనివి, ప్రమాధకరమైన కోవిడ్ కాలంలో ప్రాణాలకు తెగించి ప్రతి ఇంటి తలుపు తట్టి, కరోనా బాధితుల వివరాలను సేకరించడంలో వీరి సేవలు అమోఘమని తెలపారు. ప్రతి నెల ఒకటో తేదీన సూర్యుడు ఉదయించక మునుపే తెల్లవారుఝామున

నాలుగు గంటల నుండి ఎనిమిది గంటల లోపు ప్రతి ఇంటికి వెళ్లి అర్హులైన వారికి పింఛన్లు పంపిణీ చేయడం మనందరికీ తెలిసిందే, ఈ విధంగా చెప్పుకుంటూ పోతే వారి సేవలు అమోఘమని అందరికీ తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఎ. మల్లికార్జున మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థలో ముఖ్య కథానాయకులు వాలంటీర్లేనని, ముఖ్యమంత్రి వర్యులు తెలిపిన విధంగా 20 రోజులు ఈ పుష్కర కార్యక్రమాలు జరుగుతాయని, అందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ సహకరించాలని, ఏర్పాట్లు చేయాలని, గ్రామ వాలంటీర్లు బాధ్యతగా సేవా దృక్పథంతో పని చేసి ముఖ్యమంత్రి ఆశయాన్ని నెరవేర్చాలని తెలిపారు.

ఎమ్మెల్సీ వరుదు కల్యాణి మాట్లాడుతూ వరుసగా రెండో ఏడాది వాలంటీర్లు ఈ పురస్కారాలు అందుకోవడం ఎంతో సంతోషమని, వాలంటీర్లపై జగనన్న ఉన్న అభిమానానికి ధన్యవాదాలు అని వీరిని వాలంటీర్లు అనే బదులు జగనన్న వారియర్స్ అనడమే గొప్ప అని తెలిపారు. అనంతరం, జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి పరిపాలన వికేంద్రీకరణ చేసిన ఘనత ముఖ్యమంత్రిదేనని, అన్ని సేవలు ప్రజల వద్దకు చేరువ చేయడంలో ఎంతో సులభం అవుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ కార్పొరేషన్ చైర్మన్ కోలా గురువులు, డీసీఎం చైర్మన్ పల్లా చిన్న తల్లి, జిసిసి చైర్మన్ శోభా స్వాతి రాణి, బీసీ కార్పొరేషన్ మెంబర్ పక్కి దివాకర్, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వలంటీర్ల మహా సైన్యానికి సెల్యూట్

జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేసిన రజిత. ఏపీలో ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గొప్పదనం గురించి.. వాటి వల్ల లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాల గురించి వివరించిన వలంటీర్ రజిత.

రాష్ట్రంలోని వలంటీర్ వ్యవస్థ వైపు.. ఇప్పుడు దేశం మొత్తం చూడడం గర్వంగా ఉందని అన్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. గురువారం పల్నాడు జిల్లా నరసరావుపేటలో నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమ సభలో పాల్గొని.. వలంటీర్లను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. కొత్తగా ఏర్పాటైన పల్నాడు జిల్లా.. అందునా జిల్లా కేంద్రం నరసరావుపేట నుంచి వలంటీర్ వ్యవస్థ అనే సేవా భావానికి సెల్యూట్ చేస్తున్నామని చెప్పారు సీఎం వైఎస్ జగన్. వివక్ష, లంచం, అవినీతిలకు తావులేకుండా, కులమతరాజకీయాలను పట్టించుకోకుండా ఒక వ్యవస్థ కోసం కల గన్నామని, వలంటీర్ వ్యవస్థ ద్వారా ఆ కల సాకారమైందని ప్రశంసించారు సీఎం జగన్. వలంటీర్ వ్యవస్థ దేశంలోనే గొప్ప వ్యవస్థగా రూపుదిద్దుకుందని పేర్కొన్నారు. లాభాన్ని పట్టించుకోకుండా.. సేవే పరమావధిగా వలంటీర్లు ముందుకు సాగుతున్నారంటూ గుర్తు చేశారు సీఎం జగన్. వలంటీర్ వ్యవస్థ ద్వారా 33 రకాల సేవలను ప్రతీ ఇంటికి అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 2 లక్షల 60 వేలమంది వలంటీర్లు.. లక్షల మందికి పైగా లబ్ధిదారులకు సేవలు అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు సీఎం జగన్. ఏ పథకమైనా వివక్షకు తావు లేకుండా వలంటీర్లు సేవలు అందిస్తున్నారని, వలంటీర్లు అంటే గొప్ప సైనికులు, గొప్ప సేవకులని ప్రశంసలు గుప్పించారు. ఈ సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం తరపున చిరుసత్కారం అందజేస్తున్నామని చెప్పారు సీఎం వైఎస్ జగన్.

## ముగిసిన ఏపీ కేబినెట్..

### 24 మంది మంత్రుల రాజీనామా

మూడో ఏడాది కూడా కొనసాగించేందుకు రూ.1,259 కోట్లు చెల్లించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏప్రిల్ 22న సున్నా వడ్డీ పథకం నగదు విడుదల. తూర్పుగోదావరి జిల్లా కొత్తపేటలో 7 మండలాలలతో, 8 మండలాలతో పులివెందులలో రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. జిల్లాల పునర్విభజనలో భాగంగా 12 పోలీస్ సబ్ డివిజన్లు, 16 పోలీస్ సర్కిళ్ల ఏర్పాటుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. జిల్లా పరిషత్‌ల కాల పరిమితి, రిజర్వేషన్లు కొనసాగిస్తూ కేబినెట్ తీర్మానించింది. చిత్తూరు జిల్లా పుంగనూరులో ఏర్పాటు చేసిన వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో కొత్తగా 12 పోస్టులు మంజూరు చేస్తూ కేబినెట్ తీర్మానించింది. ఇందులో 7 టీచింగ్ పోస్టులు, 5 నాన్ టీచింగ్ పోస్టులు ఉన్నాయి. చిరు ధాన్యాల పంటలను ప్రోత్సహించేందుకు ఏపీ మిల్లెట్ మిషన్ పాలసీని 2022-23 నుంచి 2026-27 వరకు కేబినెట్ ఆమోదించింది.

ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్‌ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఒక అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌ను, రెండు ఆఫీస్ సబార్డినేట్ పోస్టుల మంజూరుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

ఉన్నత విద్యాశాఖకోసం 253 పోస్టులను మంజూరు చేస్తూ కేబినెట్ తీర్మానం. ఇందులో 23 ప్రిన్సిపల్, 31 టీచింగ్ పోస్టులు, 139 నాన్ టీచింగ్ పోస్టులు ఉన్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఏకలవ్య పాఠశాలల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కర్నూలు జిల్లా కొలిమిగుండ్ల లో 82 ఎకరాలు, నెల్లూరు జిల్లా ముత్తుకూరులో పారిశ్రామిక పార్కు కోసం 84 ఎకరాల కేటాయింపు. ప్రభుత్వ వైద్యులు ఎవరూ ప్రైవేటు ప్రాక్టీసు చేయకుండా నిషేధించే తీర్మానానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.

శ్రీకాకుళం జిల్లా ఆముదాల వలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 34 పోస్టుల భర్తీకి, ప్రకాశం జిల్లా దర్శి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 24 టీచింగ్, 10 నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదముద్ర వేసింది.

# గీతంలో ఈ-క్లబ్ ప్రారంభం




సాగర్‌నగర్ : (విజయభాను న్యూస్) : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సులు అభ్యసించే విద్యార్థులను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడానికి గాను ఈ -క్లబ్‌ను కొత్తగా గురువారం గీతం వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ డైరక్టర్ ప్రొఫెసర్ పి.రాజాపప్పు ప్రారంభించారు. నూతన ఆలోచనలతో వచ్చే విద్యార్థులకు ఈ -క్లబ్ ద్వారా మార్గదర్శకం మేస్తామన్నారు. స్టార్టప్‌లు ప్రారంభించడానికి ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు. మొత్తం 64 మంది విద్యార్థులతో ఏర్పాటైన ఈ-క్లబ్‌కు అధ్యక్షుడుగా ఎ.లిఖిత్, ఉపాధ్యక్షులుగా కె.ముధుమతి, వై. నమ్రత వ్యవహరిస్తారని ఆయన ప్రకటించారు. ఈ-క్లబ్‌కు ఎంపికైన విద్యార్థులకు అభినందించారు.

## హెచ్‌ఆర్ఎం విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ప్రసాద రెడ్డి




ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో హెచ్‌ఆర్ఎం కోర్సును అభ్యశిస్తున్న విద్యార్థులకు భారీ వేతనాలతో ఉపాధి అవకాశాలు లభించాయి. అల్ట్రాటెక్ సంస్థలో ఏడాదికి రూ 7.5 లక్షల వేతనంతో నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. వీరికి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో నియామక ఉత్తర్వులను అందజేసి అభినందించారు. విశ్వవిద్యాలయానికి పేరు తెచ్చే విధంగా విద్యార్థుల పనితీరు, ప్రగతి ఉండాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, విభాగాధిపతి ఆచార్య పి.విశ్వనాథం, ఆచార్య జాలాది రవి, ఆచార్య అరుణ్ కుమార్, బి.మోహన వెంకట రామ్ తదితరులు పాల్గొన్నారు.

## గీతం నర్సింగ్ విద్యార్థినుల ఆరోగ్యర్యాలీ




సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా గీతం డీమ్డ్‌విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ నర్సింగ్ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వలంటీర్ల ఆధ్వర్యంలో గురువారం ఆరోగ్యరక్షణ-పోషకాహారంపై స్థానిక జాలరిపేటలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ టి.మాలతి, ఎ.జాన్సిలక్ష్మి ఆధ్యర్యంలో నర్సింగ్ విద్యార్థినిలు ఇంటింటికి వెళ్ళి పరిసరాల శుభ్రత, ఆరోగ్యఅలవాట్లు, సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేసారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఆరోగ్య రక్షణపై కరపత్రాలు పంపిణీ చేసారు. జిమ్‌సర్ ఆస్పత్రి సామాజిక వైద్య విభాగం సహాయ ప్రొఫెసర్ డాక్టర్ శారధ స్థానికలకు ఆరోగ్య చిట్కాలు, వ్యాయామ ప్రాధాన్యతను తెలియ జేసారు.

# ఇస్కాన్ సాగర్ నగర్ లో ఘనంగా జరగనున్న శ్రీరామ నవమి ఉత్సవాలు




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రతి యేటా నిర్వహించినట్టే ఈ ఏడాది ఏప్రిల్ 10, ఆదివారం నాడు ఇస్కాన్-సాగర్ నగర్ లో శ్రీరామ నవమి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో వైభవంగా జరుపుకోనున్నాం. అంగరంగ వైభవంగా సాగే ఈ భక్తి పూర్వక వేడుకలకు ప్రజలందరూ ఆహ్వానితులే. వేడుకలు శ్రీరామ నవమి ముందు రోజు సాయంత్రం శోభా యాత్రతో ప్రారంభమవుతాయి. ఆలయ ప్రాంగణం అంతటా స్వామివారిని ఊరేగింపుగా తీసుకువెళతారు. రామ నవమి రోజున ఉదయం 4 గంటలకు భక్తులు పవిత్రమైన మంగళ హారతి దర్శనం చేసుకుంటారు. ఉదయం 8 గంటలకు దర్శన హారతి కోసం మందిర తెరలు తిరిగి తెరుస్తారు. అద్భుతమైన సుందరమైన స్వామివారి దర్శనామృతంలో భక్తులు తడిసి ముద్దవుతారు. అందమైన ఆభరణాలు, పుష్పాభరణాలతో అలంకరించబడిన కొత్త దుస్తులను స్వామివారు ధరిస్తారు. బెంగళూరు సహా దక్షిణ భారతదేశంలోని అనేక ఇతర నగరాల నుండి తెప్పించనున్న వివిధ రకాల పుష్పాలు స్వామివారి ప్రత్యేక అలంకారానికి మరియు అభిషేకానికి ఉపయోగిస్తారు. ఆ తరువాత ఇస్కాన్ మందిర అధ్యక్షులు శ్రీమాన్ సాంబదాస్ ప్రభుజీ రామలీలపై ప్రత్యేక ప్రవచనం ఇవ్వనున్నారు. ఉదయం 10 గంటల నుంచి సీతారామ కల్యాణం వేద మంత్రోచ్ఛరణల మధ్య ప్రారంభమవుతుంది. 21 భగ్యవంతులైన దంపతులు ఈ కళ్యాణం జరపనున్నారు. భక్తులందరికీ మధ్యాహ్నభోజన ప్రసాద వితరణతో కళ్యాణం ముగుస్తుంది. సాయంత్రం కార్యక్రమం రామచంద్రుని ఆదర్శవంతమైన జీవితంపై పూజ్య డా. నితాయి సేవిని మాతాజీ వారి ప్రవచనంతో మొదలవుతుంది. ఆ తర్వాత స్వామి వారి అభిషేకం ప్రారంభమవుతుంది. అభిషేకంతో పాటు కోలాహలంగా మొదలయ్యే కీర్తన భక్తులను మంత్రముగ్ధులను చేస్తూ ప్రతి ఒక్కరి హృదయంలో ఆధ్యాత్మిక పారవశ్యాన్నినింపుతుంది. తర్వాత భగవంతునికి భక్తులు ప్రేమతో తయారు చేసిన వివిధ రకాల రుచికరమైన వంటకాలను నైవేద్యంగా సమర్పిస్తారు. అందరికీ విందు ప్రసాద వితరణతో ఈ కార్యక్రమం ముగుస్తుంది. ఈ కార్యక్రమానికి ప్రజలందరూ ఆహ్వానితులేనని ప్రభుజీ మరియు మాతాజీ తెలిపారు. పై కార్యక్రమాలన్నీ యు-ట్యూబ్ మరియు ఫేస్-బుక్ లో ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి.

# పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలి

### వివరాలు ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలి

### డిగ్రీ పరీక్షల నిర్వహణపై ప్రిన్సిపాల్స్‌కు దిశానిర్దేశం చేసిన వీసీ ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : అనుబంధ కళాశాలల్లో డిగ్రీ పరీక్షల నిర్వహణ సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సూచించారు.గురువారం ఆన్‌లైన్ విధానంలో పరీక్ష కేంద్రాలను కేటాయించిన కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ పరీక్షలకు హాజరైన వారి వివరాలు, గైర్హాజరైన వారి వివరాలు వెబ్‌సైట్‌లో, యాప్ ద్వారా సత్వరం వర్సిటీకి పంపాలని సూచించారు.మూల్యాంకనం అంశంపై అధ్యాపకులకు ప్రిన్సిపాల్స్ అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ జవాబు పత్రాన్ని ఎంతో శ్రద్ధతో మూల్యాంకనం చేయాల్సి ఉంటుందన్నారు. మూల్యాంకనంలో తప్పిదాలు దొర్లితే సంబంధిత అధ్యాపకునిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడానికి వెనుకాడమన్నారు. ప్రస్తుతం వినియోగిస్తున్న ఓఎంఆర్ విధానంపై అందరికీ అవగాహన కల్పించారు. బఫర్ ఓఎంఆర్‌ల వినియోగం, జంబ్లింగ్ విధానం, అబ్జర్వర్ల పెంపు, సకాలంలో ఫీజులు చెల్లించడం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ, మూల్యాంకనంపై ప్రిన్సిపాల్స్ అందించిన పలు సూచనలు అధికారులు స్వీకరించడం, వెంటనే అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు సైతం జారీ చేశారు.

**నిర్లక్ష్యంగా వ్యవహించిన కళాశాలలపై చర్యలు...**

గురువారం నిర్వహించిన ఆన్‌లైన్ సమావేశానికి హాజరుకాని కళాశాలల ప్రిన్సిపాల్స్, కరస్పాండెంట్‌లు శుక్రవారం ఉదయం ఏయూ రిజిస్ట్రార్‌ను కలవాలని ఆదేశించారు. వీరిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రార్‌కు సూచించారు. ముఖ్యమైన సమావేశానికి హాజరు కాకపోవడాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు. సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్,పరీక్షల విభాగం డీన్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, కంప్యూటర్ సెంటర్ సంచాలకురాలు ఆచార్య కె.రమా సుధ తదితరులు పాల్గొన్నారు.



*శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ధర్మకర్తల మండలి సభ్యులు గా నియమించబడి ఈరోజు భాధ్యతలు స్వీకరించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ మహిళా విభాగం నాయుకులు శ్రీదేవి వర్మ , సువ్వాడ శ్రీదేవి , బయ్యావరపు రాధ , రాజేశ్వరి , రామలక్ష్మి తదితరులను అభినందించి సత్కరించిన విశాఖపట్నం పార్లమెంటు సేవాదల్ విభాగం అధ్యక్షురాలు రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఈగలపాటి యువశ్రీ*

## విద్యుత్ చార్జీల పెంపుపై సిపిఐ నిరసన





దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : ప్రభుత్వం భారీగా పెంచిన విద్యుత్ చార్జీల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గురువారం దేవరాపల్లి సమీపంలోని అనంతగిరి మండలం గంగవరంలో నిరసన కార్యక్రమం జరిగింది.సిపిఐ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గరికిన రాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడి మరి , ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నాయని ఆరోపిస్తూ విద్యుత్ చార్జీలు పెంపు ప్రకటనపై ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త చార్జీలతో రాష్ట్ర ప్రజలపై రూ 4.400 కోట్ల భారం పడుతుందన్నారు. గతంలోని 13 స్లాబులను 6 స్లాబులు గా కుదించి పెద్ద ఎత్తున భారం మోపారన్నారు.

ఒకవైపు కరోనా మహమ్మారి విరుచుకు పడటంతో ఉపాధి అవకాశాలు కోల్పోయి ఆదాయ వానరులు లేక ప్రజలు సతమత మవుతున్నా సమయంలో ముఖ్యమంత్రి. చెత్త పన్ను ఇంటి పన్ను,మురుగు నీటి పన్ను, మంచి నీరు పన్ను,ఖాళీ స్థలాలపై పన్ను,ఇన్ని రకాల పన్నులు చాలదన్నట్టుగా విద్యుత్ చార్జీలు మోత మోగించారని విమర్శించారు.

పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలన్నారు,కేంద్రం ఒక పక్క,రాష్ట్రం ఒక పక్క నిత్యం పెట్రోల్, డిజల్, గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలను పెంపుపై, పోటీ పడుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పీ. ప్రకాష్. లక్షణం,స్టాలిన్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం నూతన ట్రస్ట్ బోర్డ్ సభ్యుల ప్రమాణ స్వీకారం



సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి సభ్యులు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ ఈవో ఎంవి సూర్యకళ నూతనంగా గా నియమితులైన సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు సభ్యులను శాలువాలతో సత్కరించి సింహాద్రి అప్పన్న చిత్రపటాన్ని అందజేశారు వీరితో పాటు ప్రత్యేక ఆహ్వానితులుగా నియమితులైన నలుగురిని సభ్యులకు పరిచయం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులంతా ఆనందంతో తబ్బిబ్బు అయ్యారు సింహాద్రి అప్పన్న సేవ చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తమకు మంచి సదవకాశాన్ని కలిగించిందని ఆనందం వ్యక్తం చేశారు సింహాద్రి అప్పన్న సేవ చేయడం తమ పూర్వజన్మ సుకృతంగా పేర్కొన్నారు దేవస్థానం అభివృద్ధి పథంలో నడపడానికి ఈవో సూర్యకళ కు తమ సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు ట్రస్ట్ బోర్డు సభ్యులుగా వారణాసి దినేష్ రాజ్ గంట్ల శ్రీనుబాబుతో పాటు దొడ్డి రమణ సువ్వాడ శ్రీదేవి వంకాయల సాయి నిర్మల, దశమంతుల రామలక్ష్మి,ముందుండి రాజ్యలక్ష్మి బయ్యావరపు రాధ,సంపంగి శ్రీనివాసరావు, పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, వెంకట సతీష్, కూరాకుల నాగేశ్వర రావు, సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు వీరితో కోరాడ చంద్రమౌళి జనపరెడ్డి శేషారత్నం కేసాప్రగడ నరసింహమూర్తి గేదెల రమణమ్మ లు ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించబడ్డారు వీరందరినీ ఈవో సూర్యకళ అభినందించారు ప్రమాణ స్వీకారం అనంతరం సభ్యులు కుటుంబ సభ్యులతో కలిసి సింహాద్రి అప్పన్న దర్శించుకున్నారు ఈ ప్రమాణస్వీకార కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఉప కమిషనర్ శ్రీనివాస రెడ్డి సహాయ కమిషనర్ శాంతి ఆలయ ఏఈవో తిరుమలేశ్వరరావు రమణ మూర్తి ఆనంద్ కుమార్ పర్యవేక్షకులు గోపీనాథ్ రాజేంద్ర కుమార్ సిరిపురపు మహేష్ ఆలయ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విజయభాను

## సంపాదకీయం

### భావితరానికి బంగరుబాటలు

రేపటి ఉద్యోగాలకు అత్యవసరమైన నైపుణ్యాలను గుర్తించడం, నేటి విద్యార్థుల్లో వాటికి ప్రోదిచేసేలా కార్యాచరణ రూపొందించడం, ఆ మేరకు పిల్లల సామర్థ్యానికి పదును పెట్టడం- నవతరం భవితకు బంగరుబాటలు వేసే విశిష్ట విధానాలివి. సింగపూర్, జర్మనీ ప్రభృత దేశాలు ఆ మేరకు ప్రత్యేక కార్యక్రమాలతో తమ విద్యార్థులను ప్రణాళికాబద్ధంగా సానపడు తున్నాయి. తద్భిన్నంగా కాలంచెల్లిన పాఠ్యప్రణాళికలతో దేశీయంగా చదువులు చట్టుబండలవుతున్నాయి. భారతీయ పరిశ్రమల సమాఖ్య భాగస్వామ్యంతో 'వీబాక్స్' సంస్థ వెలువరించిన 'ఇండియా నైపుణ్యాల నివేదిక-2021' ప్రకారం- దేశవ్యాప్తంగా నూతన ఎంసీఏ పట్టభద్రుల్లో ఉద్యోగాలు సాధించగలిగిన సమర్థులు కేవలం 22శాతం. పాలిటెక్నిక్ పరిస్థితీ అధ్వానమే! దాన్ని పూర్తిచేస్తున్న వారిలో మూడొంతుల మంది తగిన నైపుణ్యాలను ఒడిసిపట్టలేకపోతున్నారు. ఎంబీఏ, ఇంజినీరింగ్ విద్యార్థుల్లో సగంమందికి పైగా సామర్థ్యాల లేమితో ఉద్యోగాల సాధనలో వెలాతెలాపోతున్నారు. 'భారతరత్న' సీఎన్ఆర్ రావు గతంలో ఉద్ఘాటించినట్లు- పాఠ్యాంశాల నవీకరణలో చురుగ్గా వ్యవహరించని విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థలదే ఈ పాపం! పాఠ్యపుస్తకాల నుంచి పరీక్షల నిర్వహణ వరకు మేటవేసిన పలు సమస్యలతో బడి చదువులూ అదే తీరుగా వట్టిపోతున్నాయన్నది యథార్థం. కొవిడ్ మహమ్మారి విజృంభించి విద్యాప్రమాణాలు మరీ దిగనాసిపోయిన దుస్థితిలో... 2022-23 విద్యాసంవత్సరానికి బోధనా ప్రణాళికల హేతుబద్ధీకరణకు జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్సీఈఆర్టీ) సమాయత్తమవుతోంది. సంక్షోభ సమయంలో పిల్లలపై భారం తగ్గించేందుకు పాఠ్యపుస్తకాల్లో మార్పులుచేర్పులు చేయాలని ఆ సంస్థ తాజాగా నిశ్చయించింది. తరగతి గదిలో మూసవిధానాల దుష్ఫలితంగా భారతీయ విద్యార్థుల్లో అత్యధికులు జ్ఞానార్జనలో విఫలమవుతున్నారని యునిసెఫ్ లోగడే హెచ్చరించింది. దేశాభివృద్ధికి విఘాతకరమైన ఆ దురవస్థ తొలగిపోవాలంటే- అన్ని స్థాయుల పాఠ్యప్రణాళికలూ ఎప్పటికప్పుడు నవ్యతను సంతరించుకోవాలి. మార్కులు, ర్యాంకులే లక్ష్యంగా సాగే బట్టీ చదువుల్ని వదిలిపెట్టి భావితరానికి జీవన నైపుణ్యాలను అందించే మేలిమి విద్యావ్యవస్థను కొలువుతీర్చాలి! చిన్ననాటి నుంచే వృత్తివిద్యలను బోధిస్తే, ఏ దశలో చదువుకు దూరమైనా పిల్లలు తమ కాళ్లపై తాము నిలబడగలరన్నది మహాత్ముడి మేలిమి సూచన. దశాబ్దాలుగా దాన్ని నిర్లక్ష్యం చేసిన పాలకుల పుణ్యమా అని దేశీయ యువశక్తి నీరుగారిపోతూ, నిరుద్యోగ భూత కబంధ హస్తాల్లో విలవిల్లాడుతోంది. సమగ్ర శిక్షా పథకం కింద దేశవ్యాప్తంగా 14 వేలకు పైగా పాఠశాలల్లో దాదాపు 16 లక్షల విద్యార్థులకు వృత్తివిద్యా బోధన కొనసాగుతోందని కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్సభలో ప్రకటించింది. దేశీయంగా మొత్తం బడిపిల్లల సంఖ్య(పాతిక కోట్ల మందికి పైగానే)తో పోలిస్తే అది చాలా స్వల్పం. పాఠశాలల్లో వృత్తివిద్యలను సమధికంగా ప్రోత్స హిస్తూనే- డిగ్రీ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించిన 'జీవన్కౌశల్' ప్రణాళికను పూర్తిస్థాయిలో పట్టాలకు ఎక్కించాలి. 21వ శతాబ్ది నైపుణ్యాలైన సృజనాత్మకత, విమర్శ నాత్మక బుద్ధి కుశలత, సాంకేతిక ప్రజ్ఞ, సంభాషణ, సమస్యా పరిష్కార సామర్థ్యాలను విద్యార్థుల్లో ఇనుమడింపజేసేలా పాలకుల కార్యాచరణ పదునుతేలాలి. 2030 నాటికి 30 కోట్ల మంది భారతీయ యువతీ యువకు లకు నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రైస్వాటర్కూపర్స్, యునిసెఫ్ ఇటీవల ముందుకొచ్చాయి. కనీస మౌలిక వసతులు, ఉపాధ్యాయుల కొరతతో కునారిల్లుతున్న పాఠశాలల స్థితిగతులు సత్వరం మెరుగు పడితేనే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పునాదులు పటిష్ఠ మవుతాయి. అంతర్జాతీయ శక్తిగా భారతదేశం వెలుగు లీనాలంటే- చదువుల్లో సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టి, భావి తరాన్ని నిపుణ మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభు త్వాలు ముందడుగు వేయాల్సిందే!

# న్యూఢిల్లీ టీటీడీ స్థానిక సలహామండలి ప్రమాణ స్వీకారం






తిరుమల/తిరుపతి (విజయభాను న్యూస్) : న్యూఢిల్లీ స్థానిక సలహామండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం న్యూఢిల్లీలోని శ్రీవారి ఆలయంలో జరిగింది. టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవి.సుబ్బారెడ్డి, న్యూఢిల్లీ స్థానిక సలహామండలి ప్రెసిడెంట్ శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. వైస్ ప్రెసిడెంట్తోపాటు ఇతర సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో వైస్ ప్రెసిడెంట్ వై.గంగారావు, సభ్యులు వినోద్ సిన్హా, టి.విజయ్ రాఘవ్ మూర్తి, సంజీవ్ రావు, సంజీవ్ నందా, ఆర్ఎల్.శాలి, ఆర్.సదానందరెడ్డి, ఎన్.నాగసత్యం, చంద్రశేఖరరావు, బి.మహేష్కుమార్, లలిత్ భాసిన్, కెపి.సుందర్రావు, జయకుమార్ భరద్వాజ్, దినేష్ కుమార్, బి.మదన మోహన్ రెడ్డి, అనిల్ కపూర్, ఎ.కృష్ణమోహన్, సబితారెడ్డి రామిరెడ్డి, ఆచార్య గీతాసింగ్, ఆచార్య యోగేష్ సింగ్, ఆచార్య సి.షీలారెడ్డి, జెవి.రామమూర్తి ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఏఈవో కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



విశాఖ పర్యటనకు విచ్చేసిన రాజ్యసభ సభ్యులు, వైకాపా రాష్ట్ర అనుబంధ విభాగాల ఇన్చార్జ్ వి. విజయసాయిరెడ్డిని విశాఖపట్నం విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సత్కరించి స్వాగతం పలుకుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పేడాడ రమణి కుమారి, శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొల్లి సింహాచలం.



## పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించి, జిఎస్టి పరిధిలోకి తీసుకురావాలి

### - సిపిఐ ఆధ్వర్యంలో " మోకాళ్ళపై నిరసన"




సీతమ్మధార (విజయభాను న్యూస్) : పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించి, జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని సిపిఐ నగర కౌన్సిల్ సభ్యులు పడాల గోవిందు డిమాండ్ చేశారు. గురువారం ఉదయం సీతమ్మదార రైతు బజార్ ఎదురుగా ఉన్న పెట్రోల్ బంకు వద్ద పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ నగర కౌన్సిల్ సభ్యులు పడాల గోవిందు మాట్లాడుతూ ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి పెట్రోల్ డీజిల్ రేట్లు విపరీతంగా పెంచుతున్నట్లు విస్తృతంగా ప్రచారం చేసిన ఈ ప్రభుత్వం ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో చేస్తున్నదేమిటో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పక్క రాష్ట్రాల కంటే కూడా ఆంధ్రప్రదేశ్ లో పెట్రోల్ డీజిల్ ధరలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. సంక్షేమ పథకాల పేరుతో పది రూపాయల వాటాను ప్రజలకు పంచిపెడుతూ, వారి నుండే వంద రూపాయలు వసూలు చేసుకుంటున్నా ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కేవలం వైఎస్ఆర్సిపి పార్టీ మాత్రమే అని ఎద్దేవా చేశారు. నిత్యవసర సరుకులు ఆకాశాన్నంటుతున్నాయి, గ్యాస్ రేట్లు కూడా నెలలో మూడు సార్లు పెరుగుతున్నాయి. పేద మధ్యతరగతి కుటుంబాలు రవాణా వ్యవస్థ పై ఆధారపడి లక్షల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. అటువంటి కుటుంబాలు పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడంతో వాళ్ల జీవనాధారం పూర్తిగా దెబ్బతింటుందన్నారు. ఏమాత్రం ప్రజలపై చిత్తశుద్ధి ఉన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించి ఈ ప్రభుత్వాలు ప్రజల ప్రభుత్వమని తెలియజేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేయడానికి మాత్రమే మీ 151 మంది ఎమ్మెల్యేలు ఉన్నట్లుగా ప్రజలు అర్థం చేసుకునే సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు.ఎన్ మధు రెడ్డి దారపు లక్ష్మణ్ రెడ్డి కెల్లా రమణ. లోడగల రమణ ఏ ఐ టి యు సి నాయకులు అడ్డూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాంగం

మాసం : సప్తమి రా. 8.25 ఆర్ద్ర రా. 11.24
ఉ.వ. 6.07 ల 7.53

శుక్రవారం
04-02-2022

a **మేషం** : ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయా లకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. b **వృషభం** : పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సం బంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. c **మిథునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారా లకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. d **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. e **సింహం** :నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. f **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలో చనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించి నంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవ కాశాలు లభిస్తాయి. g **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. h **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగి స్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయ వాదులతో సంప్రదింపుల ు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరి స్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. j **మకరం** :స్త్రీలకు బంధువుల రాక వల్ల ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి యాజమాన్యం తీరు ఆందోళన కలిగిస్తుంది. చేతివృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. గృహ నిర్మాణాలు, మరమ్మతులు అనుకూలిస్తాయి.

# భక్తుల పాలిట పెన్నిధి కర్మన్ఘాట్ ఆంజనేయస్వామి

శ్రీఆంజనేయస్వామి భక్తులపాలిట పెన్నిధి. నిత్యం రామ ధ్యానంలో వుండే ఆయనను స్మరిస్తే అన్ని రకాల భూత, ప్రేత, పిశాచ భయాలను పోగొడతాడు. ధ్యానముద్రలో స్వయంభువుగా వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి అవతరించిన క్షేత్రమే హైదరాబాద్లోని కర్మన్ఘాట్ ఆలయం. వందల ఏళ్ల నుంచి భక్తులను దీవిస్తూ ధ్యానముద్రలో వున్న అంజ నాసుతుని దర్శనాన్ని చేసుకుంటే అన్ని రకాలుగా మంచి ఫలితాలు లభిస్తాయి.

ముఖ్యంగా సంతానం లేనివారు స్వామిని దర్శించి నిండుమనస్సుతో ప్రార్థిస్తే సంతానం కలుగుతుందని పెద్దలు చెబుతారు.

రెండో ప్రతాపరుద్రునికి దర్శనం..

క్రీ.శ. 1148లో కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించే రెండో ప్రతాపరుద్రుడు వేటాడుతూ అలసి ఇక్కడ ఒక రాయిపై విశ్రమిస్తాడు. కాసేపటికి అతనికి పులి గాండ్రింపు శబ్దాలు వినిపించడంతో అప్రమత్తుడ్కై విల్లంబులు ధరించి అక్కడకు వెళుతాడు.

అక్కడ ఏమి కనిపించకపోవడంతో తిరిగి రాయి వద్దకు వస్తాడు. మళ్లీ పులి గాండ్రింపు వినరావడంతో తిరిగి గాలిస్తాడు. అప్పుడు కూడా ఎలాంటి జంతువు కనిపించలేదు. అదే సమయంలో రామశబ్దం రావడంతో చేతులు జోడించి ఆ అద ృశ్యమూర్తిని ప్రార్థిస్తాడు. ధ్యానం చేస్తే దర్శనమిస్తానని ఆ మూర్తి స్వరం వినిపిస్తుంది. దీంతో రాజు అక్కడ ఏకాగ్రతతో ధ్యానం చేస్తాడు. కొద్దిసేపటికి ఇక లే నాయనా అంటూ స్వరం వినిపించడంతో రాజు కళ్లు తెరిచి ఆ శబ్దం వచ్చిన చోట వెతకగా ధ్యానాంజ నేయస్వామి విగ్రహం లభ్యమైంది.

పరమానందభరితుడ్కైన రాజు ఆ విగ్రహానికి పూజలు చేసి కోటకు తిరిగి వెళ్లిపోతాడు. ఆ రాత్రి కలలో స్వామివారు అతనికి ప్రత్యక్షమై తనకు ఆలయం నిర్మించమని ఆదేశిస్తారు. స్వామి అనుజ్ఞ ప్రకారం ఆలయాన్ని నిర్మించినట్లు చారిత్రక ఆధారాలు తెలుపుతున్నాయి. స్వామివారిని అనం తరం కాకతీయ రాజులందరూ ఇష్టదైవంగా పూజించడంతో క్షేత్ర మహిమ అన్ని ప్రాంతాలకు వ్యాపించడంతో భక్తులు వేల సంఖ్యలో స్వామి దర్శనానికి వచ్చేవారు.

స్వామివారే హెచ్చరించారు..

17వ శతాబ్దంలో గోల్కొండ సామ్రాజ్యాన్ని మొగల్ పాలకుడు ఔరంగజేబ్ స్వాధీనం చేసుకున్నాడు. అతని సైన్యంలోని కొందరు ధ్యానాంజనేయస్వామి ఆలయం వద్దకు చేరుకొని ఆలయాన్ని ధ్వంసం చేసేందుకు యత్నిం చారు. అయితే స్వామి దివ్యశక్తితో వారు విజయం సాధించ లేకపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఔరంగజేబ్

## సంకీర్తన

స్వయంగా దాడికి దిగాడు. ఈ క్రమంలో ఆలయం వద్దకు చేరుకోగా ఆలయం నుంచి పెద్ద స్వరంతో 'మందిర్ తోడ్నా హైతో పహలె తుమ్ కరో మన్ఘట్'(ఆలయాన్ని ధ్వంసం చేయాలనుకుంటే మనస్సును గట్టిగా చేసుకో) అని పలికింది. దీంతో ఔరంగజేబ్ తనకు కనపడమని కోరగా తాటిచెట్టు కంటే ఎత్తైన రూపం కనిపించడంతో అతను భీతిల్లి వెనుదిరిగాడు. కరో మన్ఘట్ అన్న పేరే కర్మన్ఘాట్గా మారింది.

నిత్యపూజలు

స్వామివారి ఆలయంలో నిత్యపూజలు జరుగు తుంటాయి. రోజూ వందలాది మంది భక్తులు స్వామి వారి దర్శనం కోసం వస్తుంటారు. ఈ ఆలయ ప్రాంగణంలో పలు ఉపాలయాలను నిర్మించారు.

ప్రశాంతమైన వాతా వరణంలో వుండే ఆలయంలో స్వామివారి మూలవిరాట్ విగ్రహాన్ని దర్శించుకుంటే



మనసుకు ప్రశాంతత చేకూరు తుంది. కొత్తగా కొనుగోలు చేసిన మోటార్ వాహనాలకు ఇక్కడ పూజ చేయిం చడం సంప్రదాయం. నిత్యం అనేక వాహనాలకు శకట పూజ జరుగుతుంది.

ఇలా చేరుకోవచ్చు

హైదరాబాద్ నగరంలోని ఇన్నర్ రింగ్రోడ్డు సమీపంలో ఆలయం వుంది. దిల్సుఖ్నగర్, ఎల్బీనగర్ల నుంచి చేరుకోవచ్చు.

మీర్పేట్, జిల్లెల్లగూడ, నాదర్గుల్, ఆర్.ఎన్.రెడ్డినగర్...తదితర శివారు ప్రాంతాలకు వెళ్లే సిటీ సర్వీసులు కర్మన్ఘాట్ మీదుగానే వెళుతాయి.

# వసంతభాల పాఠశాలను పూర్తిస్థాయి ప్రభుత్వ ఉపాధ్యాయులతో నడపాలి

## - అఖిలపక్షం ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు వినతి, నిరసన.




సీతమ్మధార (విజయభాను న్యూస్) : స్థానిక వసంతబాల విద్యోదయ పాఠశాల సొసైటీకి సంబంధించినది ,ప్రస్తుతానికి ప్రైమరీ పాఠశాలలో 100 మంది విద్యార్థులు ఉండగా వీరికి ముగ్గురు మాత్రమే ఎయిడెడ్ సిబ్బంది , ఉన్నత పాఠశాలలో 238 మంది విద్యార్థులు ఉండగా ముగ్గురు ఎయిడెడ్ సిబ్బందితో మాత్రమే పాఠశాల నడపడం చాలా దారుణం, ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కనీసం 13 మంది సిబ్బంది తో నడపవలసిన పాఠశాల ప్రస్తుతానికి పనిచేస్తున్న ఈ ఆరుగురు సిబ్బందిని కూడా కరస్పాండెంట్ ప్రభుత్వానికి స్వాదీనాపరిచారు, ఈ పాఠశాలలో సుమారు 338 మంది విద్యార్థులు ఉన్నారు, వీరికి 2021-2022 విద్యాసంవత్సరం పూర్తి అయినంతవరకు పాత ఆరుగురు సిబ్బందిని ప్రభుత్వం వారు డెప్యూటేషన్ మీద ఇక్కడే ఉంచారు. మరి 2022-23 వచ్చే విద్యాసంవత్సరం నుండి విద్యార్థులకి పాఠాలు ఎవరు చెప్తారని తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వమే క్రొత్తగా ఉపాధ్యాయులను నియమించి పాఠశాలను నడపాలని కోరుకుంటున్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సమయం. హేమంతకుమార్, పూర్వ విద్యార్థులు సనపల. తిరుపతి రావు, పడాల. రమణ, గోవింద్, లక్ష్మణ్, మల్లవరపు. శంకర్, గౌతమ్, శ్రీను, వెంకటేష్, ప్రసాద్, నండూరి. సుబ్రహ్మణ్యం, తల్లితండ్రులు అధ్యక్షులు దుర్గారావు, లక్ష్మి, రామకృష్ణ,మేక సత్యకిరణ్,గొంప. ధర్మారావు, లొడగల. కృష్ణ,టీడీపీ, జనసేన, బీజేపీ, వైసీపీ తదితర పార్టీలు సంఘీభావం తెలిపారు. చివరగా డి ఈ ఓ మరియు కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు.

## వాలంటీర్లు కలిసికట్టుగా జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి..



అల్లూరి జిల్లా (విజయభాను) పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అందరంకలిసికట్టుగా పనిచేసి జిల్లాను అభివృద్ధి చేద్దామన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అవతరణ జరిగింది, ఎంతో మంది ఐ ఎ ఎస్, ఐపి ఎస్అధికారులు జిల్లాలో ఉన్నారని పూర్తి స్థాయిలో జిల్లా అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు.పాలనలో మార్పు రావడానికి వాలంటీర్ వ్యవస్థ దోహదపడుతుందన్నారు. ప్రతీ పథకాన్ని లబ్దిదారులకు అందిస్తూ అద్భుతమైనసేవలను వాలంటీరుల అందిస్తున్నారని ప్రశంసించారు. గతంలో ఏ పథకంకావాలన్నా ఎంపిడిఓకార్యాలయాల చుట్టూ తిరగవలసి వచ్చేదని గ్రామసచివాలయం వ్యవస్థ వచ్చాకగడపదగ్గరకేప్రభుత్వపథకాలువస్తున్నాయన్నారు. దేశ చరిత్రలో వాలంటీర్ వ్యవస్థ ఇతర రాష్ట్రాలకుఆదర్శంగా నిలుస్తోందన్నారు. ప్రతీ రెండువేల జనాభాకు గ్రామసచివాలయం, రైతు భరోసా కేంద్రాలు అందుబాటులోకి రావడం వలనలబ్దిదారుకు కుటంబసభ్యులుగాసేవలందిస్తున్నారన్నారు. ఆంధ్ర ప్రదేశ్నుఆదర్శంగా తీసుకుని కేరళలో వాలంటీర్ వ్యవస్థ, పంజాబ్ ఇంటింటికి రేషన్కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. వాలంటీర్ల సమస్యలనుప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. జిల్లాలో ఐదువేల మంది వాలంటీర్లు సేవలందిస్తున్నారనిఅన్నారు.మారుమూల గ్రామాలవాలంటీర్లకు అవార్డులు ప్రధానం చేయాలన్నారు. అరకు కాఫీకుఅంతర్జాతీయ ఖ్యాతి రావడానికి అప్పటి ప్రాజెక్టు సోమేష్ కుమార్ ఉందన్నారు . అందరం సమర్ధవంతంగా పని చేసి జిల్లాను అభివృద్ధిచేయాలని చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ రోణంకి గోపాలకృష్ణ,ట్రైకార్ చైర్మన్ శతక బుల్లి బాబు, ఎం పి డి ఓ గారు వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం ...



కంచరపాలెం (విజయభాను న్యూస్) : యువతి అదృశ్యమైన ఘటన కంచరపాలెం పోలీస్ పరిధిలో చోటు చేసుకుంది. ఘటనకు సంబంధించి కంచరపాలెం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.గొల్ల కంచరపాలెం ప్రాంతానికి చెందిన

నమ్మి ధన ప్రియాంక ( 23 ) ఇటీవల డిగ్రీ పూర్తి చేసింది. ఇదిలా ఉండగా ఈ నెల 5వ తేదీన రాత్రి 8 : 30 నిమిషాల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లిన ప్రియాంక ఎంతసేపటికి ఇంటికి చేరుకోక పోవడంతో యువతి బంధువులు స్నేహితుల ఇళ్లల్లో, బంధువుల ఇళ్లల్లో వెతికినా ప్రయోజనం లేకపోవడంతో యువతి తల్లి నమ్మి రత్నం గురువారం సాయంత్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు సీఐ కృష్ణ రావు నేతృత్వంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పీఎం జీవన్ జ్యోతి ఆర్థిక సహాయం అందజేత



మద్దిలపాలెం (విజయభాను న్యూస్) :

ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకం తో చిల్లా ఏర్రయమ్మ కు 2 లక్షల ఆర్థిక సహాయన్ని ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ తాళ్ళవలస బ్రాంచ్ మానేజర్ సంద్య అందజేశారు. ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ తాళ్ళవలస లోబ్రాంచ్ మానేజర్ సంధ్య ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం డ్వాక్రా మహిళలతో జరిగిన కార్యక్రమంలో ఇటీవల భర్తను కోల్పోయిన చిల్లా ఏర్రయమ్మ కు ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకం తరపున 2 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంలో ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ సంవత్సరానికి 1342/ రూపాయలు చెల్లించడం వలన ఆపదలోనున్న కుటుంబ సభ్యులు 24 లక్షల రూపాయలు ఆర్థిక లబ్ధి పొందవచ్చని తెలిపారు ఈ సమావేశంలో పలువురు డాక్రా మహిళలలు పాల్గొన్నారు.



హలీం రుచి చూసిన - కెకె.రాజు ... రంజాన్ వేడుకలను పురస్కరించుకొని జగదాంబ కూడలి వద్ద జీవీఎంసీ 42 వ వార్డు అధ్యక్షుడు షేక్. జుబ్బిర్ హైదరాబాది దిల్ సే పేరుతో ఏర్పాటుచేసిన హలీం సెంటర్ ను విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె.రాజు గురువారం సందర్శించారు. ఈ మేరకు హలీం సెంటర్ లో చికెన్, మటన్ తో ప్రత్యేకంగా చేసిన హలీం ను రుచి చూశారు. ప్రత్యేకంగా రంజాన్ నెలలో మాత్రమే హలీం అందుబాటులో ఉంటుందని హలీం రుచి చూసేందుకు పెద్ద ఎత్తున వినియోగదారులు వస్తూ ఉంటారని నిర్వాహకుడు జుబ్బిర్ తెలిపారు.

# ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకుల్లో ఏపి టాప్

- ఇన్వెస్ట్ ఇండియా సంస్థ వెల్లడి
- ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధంటే బాబు కు ఏడుపెందుకో
- జాతీయ పార్టీ (సీపీఐ)ని తోక పార్టీగా మార్చిన ఘనుడు నారాయణ
- వలంటీర్లకు సత్కారంతో సేవలకు గుర్తింపు
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి



అమరావతి (విజయభాను న్యూస్) : కరోనా సంక్షోభంతో దేశమంతా కొట్టుమిట్టాడుతుంటే ఆంధ్రప్రదేశ్ లో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుచూపు, పాలనా సంస్కరణలు ఫలితంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు విపరీతంగా పెరిగాయని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. ఇన్వెస్ట్ ఇండియా తాజాగా వెలువరించిన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకుల్లో ఏపీ అగ్రస్థానంలో నిలిచిందని అన్నారు.. 2019 అక్టోబర్ నుంచి 2021 డిసెంబర్ వరకు రాష్ట్రంలో 451 మిలియన్ అమెరికన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయని ఇన్వెస్ట్ ఇండియా సంస్థ పేర్కొందని అన్నారు. పిల్లలు ధారాళంగా ఇంగ్లీష్ మాట్లాడటంలో క్రైస్తవ మిషనరీ స్కూళ్ల పాత్ర అమోఘమని ప్రశంసించిన చంద్రబాబు ఇప్పుడు అదే నోటితో ఇంగ్లీష్ మీడియం పెట్టి తెలుగు తల్లి గొంతు కోస్తారా అని ఎలా అనగలుగుతున్నాడని అన్నారు. పేద విద్యార్థులకు మంచి భవిష్యత్ అందించే దేవాలయాలవంటి ప్రభుత్వ స్కూళ్లపై పడి చంద్రబాబు ఎందుకు ఏడుస్తున్నారని, ఆయనలాగా గారడీ విద్యలు వేరెవరూ ప్రదర్శించలేరని అన్నారు. జాతీయ పార్టీ (సీపీఐ)ని తోక పార్టీగా మార్చిన ఘనుడు నారాయణ అని, నీడనిచ్చిన పార్టీనే హత్య చేసిన వ్యక్తి ఆత్మహత్యలంటూ మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు.

వారికి, వీరికి కాదు సీపీఐ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయో నారాయణ చెప్పాలని అన్నారు. కమ్యూనిస్టు ముసుగు తీసేసి చిలక జోస్యం చెప్పుకోవాలని హితవు పలికారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, పథకాలను గడప గడపకూ చేరవేసి లబ్ధిదారులకు పారదర్శకంగా సేవలందిస్తున్న గ్రామ, వార్డు వలంటీర్ల నిబద్ధతను రాష్ట్ర ప్రభుత్వం గుర్తిస్తూ వరుసగా రెండో ఏడాది సత్కరించిందని, సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులతో సత్కరించడంతో పాటు నగదు బహుమతి, ప్రశంసా పత్రాలను అందజేసిందని అన్నారు. వలంటీర్ల పనితీరు ప్రామాణికంగా అవార్డులకు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.

అవినీతికి తావు లేకపోవడం, సచ్ఛీలత, ఇంటింటి సర్వే, పింఛన్ల పంపిణీ, హాజరు, యా వినియోగం, నవరత్నాల అమలులో భాగస్వామ్యం, రేషన్ డోర్ డెలివరీ, పింఛన్ కార్డు, రైస్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయించడం, కోవిడ్ వ్యాక్సినేషన్ తదితర అంశాల్లో వాలంటీర్ పనితీరు ఆధారంగా అవార్డులకు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. 875 మందికి సేవా వజ్ర,4136 మందికి సేవా రత్న, 228322 మందికి సేవా మిత్ర అవార్డులతో పాటు నగదు పురస్కారాన్ని ప్రధానం చేయడం జరిగిందని అన్నారు. సీఎం జగన్ సంక్షేమ పాలనతో వలంటీర్ల సేవలు ఎనలేనివని అన్నారు.

# 25రోజుల పోరాటప్రతిమకు విజయం

### - మద్యం షాప్ తొలగించాలని ధర్నాలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు

### - భవిష్యత్తులో బార్లకు, మద్యం దుకాణాలకు ఇల్లులు గానీ షాపులు గానీ అద్దెకు ఇవ్వకండి : టీడీపీ నేత సనపల వరప్రసాద్




మాధవధార /మురళీనగర్ ( విజయభాను న్యూస్) : గ్రేటర్ విశాఖ 50 వ వార్డు మురళీనగర్ ప్రధాన రహదారి లో జనవాసాల మధ్య ఏర్పాటు చేసిన అశోక రెస్టారెంట్ & బార్ దుకాణం ఏర్పాటుకు వ్యతిరేకంగా గత 25రోజులుగా చేస్తున్న నిరసనకు విజయం దక్కిందని మురళీనగర్ రెసిడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు సనపల వరప్రసాద్అ న్నారు.జనవాసాల మధ్య ఏర్పాటు చేసిన మద్యం దుకాణం ను తొలగించాలని గత 25రోజులుగా నిరసన తెలిపిన సిపిఎం,జనసేన, బీజేపీ,సిపిఐ, టీడీపీ,వైసీపీ,వివిధ పార్టీ నేతలు, మాధవధార ప్రజానీకానికి,మురళీనగర్ ప్రజానీకానికి,మహిళా సంఘాల నేతలకు మురళీనగర్ రెసిడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు సనపల వరప్రసాద్ అభినందనలు తెలిపారు.స్థానిక ప్రజల సహకారంతో రెస్టారెంట్ బార్ తెరువకుండా దర్నాకు దిగి అక్కడే నిరశన శబిరం ఏర్పాటు చేసింది. అనంతరం ఈదర్నాలో చేరి నిరశనకు బలం చేకూర్చారు అని అన్నారు. మద్యం షాప్ మూసివేయడానికి సహకరించిన ఎక్సైజ్ శాఖ డిప్యూటీ




కమిషనర్ శ్రీకాంత్ రెడ్డికి, సూపర్ ఇండెంట్ శ్రీనివాసు,జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు కు ఈ సందర్భంగా వరప్రసాద్ ధన్యవాదములు తెలిపారు.ఇకపై మురళినగర్ లో రెస్టారెంట్ అండ్ బార్ లకు ఎవరు కూడా ఇళ్లు గాని, షాపలు గాని ఎటువంటివి అద్దెకు ఇవ్వవద్దని వరప్రసాద్ పిలుపునిచ్చారు.

# సింహాచల దేవస్థానం అభివృద్ధికి కృషి చేయాలి

**- పంచగ్రామాల సమస్య పరిష్కానికి ప్రయత్నించాలి - త్వరలోనే మాన్సాస్ ట్రస్ట్ కు బోర్డు సభ్యులు నియామకం**

**- ఎంపీ (రాజ్యసభ), అనుబంధ విభాగాల రాష్ట్ర ఇన్చార్జ్ విజయసాయి రెడ్డి**





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సింహాచల దేవస్థానం ఔన్నత్యాన్ని కాపాడాలని, దేవస్థానం అభివృద్ధి చేయడంలో చురుకైన పాత్ర పోషించాలని రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. సింహాచలం దేవస్థానానికి కొత్తగా నియమితులైన బోర్డు సభ్యులు గురువారం నగరంలోని సర్క్యూట్ హౌస్ లో ఎంపీ విజయసాయి రెడ్డిని కలిసారు. ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి బోర్డు సభ్యులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశాల మేరకు మెత్తం 14 మంది సభ్యులలో 50 శాతం రిజర్వేషన్ పాటిస్తూ ఏడుగురు మహిళలను నియమించడం జరిగిందని అన్నారు. బిసి, ఎస్సి,ఎస్టి ఇతర వర్గాలకు ప్రాధాన్యత కల్పించడం జరిగిందని అన్నారు. ఇద్దరు ప్రత్యేక ఆహ్వానితులను కూడా నియమించడం జరిగిందని అన్నారు. గతంలో కోవిడ్ పాటు అనేక ఇతర కారణాల వల్ల అశించిన మేర అభివృద్ధి జరగలేదని, ప్రస్తుత బోర్డు సభ్యులు దేవస్థానం అభివృద్ధికి శక్తి వంచనలేకుండా కృషి చేయాలని కోరారు. దేవస్థానం ఆస్తులను కాపాడాలని అన్నారు. 23 కిలోమీటర్ల వ్యాసార్ధం కల్గిన కొండ చూట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ మేరకు తన ఎంపీ నిధుల నుండి రూ.5 కోట్లు జిల్లా కలెక్టర్ అకౌంటకు పంపించడం జరిగిందని, అనకాపల్లి ఎంపీ సత్యవతి, తన ఎంపీ నిధుల నుండి రూ. 3 కోట్లు కలెక్టర్ అకౌంట్ కి పంపించడం జరిగిందని అన్నారు. ప్రహరీ గోడ నిర్మాణం పూర్తిచేయడానికి రూ20 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేయడం జరిగిందని మిగిలిన మెత్తాన్ని కార్పోరేట్ కంపెనీల నుండి సిఎస్ ఆర్ ఫండ్ కింద సేకరించడం జరుగుతుందని అన్నారు. సేకరించిన నిధులతో ప్రహరీ గోడ నిర్మాణం విఎంఆర్ డి ఏ ఆద్వర్యంలో చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నామని. సభ్యులు పంచగ్రామాల సమస్య పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. కూలిపోయిన, పాడైపోయిన ఇల్లు పునర్నిర్మించుకోడానికి, కొత్తగా మొదటి అంతస్థు కట్టుకునేందుకు గతంలో అదికారికి సమావేశంలో తీర్మానం చేయడం జరిగిందని గుర్తుచేసారు. పంచగ్రామాల సమస్యను కోర్టు ద్వారా పరిష్కరించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నామని, గతంలో 3 సార్లు హియరింగ్ కు వచ్చి ఆగిందని, మరో 6 నెలలలో హైకోర్టులో హియరింగ్ వచ్చే అవకాశం ఉందని అన్నారు. భక్తుల సౌకర్యార్ధం గిరి ప్రదక్షిణ కూడా ఏర్పాటు చేయడానికి సంకల్పించడం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, టూరిజం దేవాదాయ శాఖా మంత్రి కిషన్ రెడ్డి ప్రసాద్ పథకం క్రింద రూ54 కోట్ల సింహాచల దేవస్థానం అభివృద్ధికి కేటాయించడం జరిగిందని, ఈ నిధులతో దేవస్థానం మరింతగా అభివృద్ధి చేయాలని కోరారు. త్వరలోనే మాన్సాస్ ట్రస్టుకు కూడా బోర్డు సభ్యులను నియమించడం జరుగుతుందని అన్నారు. మాన్సాస్ ట్రస్టు ను పివిజి రాజు ఒక ఉన్నత లక్ష్యంతో స్థాపించడం జరిగిందని, ప్రస్థుతం ట్రస్టు కార్యకలాపాలలో పారదర్శకత లోపించిందని అన్నారు. రాజకీయాలతో సంబందం లేకుండా సామాన్య పౌరులను, వివిధ రంగాల్లో నిపుణులైన వారిని బోర్డు సభ్యులుగా నియమించడం జరుగుతుందని అన్నారు. అనంతరం బోర్డు సభ్యులను విజయసాయి రెడ్డి దుశ్శాలువలతో సత్కరించారు. అనంతరం కొత్తగా నియమితులైన సభ్యులు విజయసాయి రెడ్డిని ఘణంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్సిలు, వంశీకృష్ణశ్రీనివాస్, వరుదు కళ్యాణి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుబద్ర, నెడ్ క్యాప్ చైర్మెన్ కేకే రాజు, బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మెన్ సీతంరాజు సుధాకర్, పేడాడ రమణికుమారి, మాదవీ వర్మ, కొత్తగా నియమితులైన బోర్డు సభ్యులు పాల్గొన్నారు.



## రైల్వే అంతర్ విభాగాల క్రీడా పోటీలకు సంబంధించిన జెర్సీ విడుదల




విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : నెల రోజుల పాటు ప్రతిష్టాత్మకంగా జరిగే మెగా క్రీడా సంబరమైన అంతర్ రైల్వే విభాగాల డిఆర్ఎం కప్-2022, రేపు ఉదయం 08.00 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ ఈవెంట్ను ఈస్ట్ కోస్ట్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ వాల్తేర్ డివిజన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ నుండి 8వ తేదీ నుంచి మే- 6వ తేదీ 2022 వరకు నిర్వహిస్తుంది. ఉదయం 08.00 గంటలకు వాల్తేర్ రైల్వే క్రికెట్ స్టేడియంలో ప్రారంభోత్సవ వేడుక జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఆర్ఎం అనుప్ సత్పతి హాజరుకానున్నారు. ఈ క్రీడా మేళాలో మహిళా ఉద్యోగులకు ఐదు ఈవెంట్లు ఉండగా వివిధ విభాగాలకు చెందిన రైల్వే ఉద్యోగులు 12 ఈవెంట్లలో పాల్గొంటారు. అరకు, దామంజోడి, కోరాపుట్, కిరండూల్, బచేలి, రాయగడ, పలాస, శ్రీకాకుళం వంటి వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న రైల్వే సిబ్బందితో కూడిన మొత్తం 18 బృందాలు పాల్గొంటాయి. ఉద్యోగుల్లో క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించడం మరియు ఈస్ట్ కోస్ట్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ లో నూతన సభ్యులను టీమ్లో చేర్చడానికి ప్రతిభను గుర్తించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయంలో వాల్తేర్ డివిజన్ స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రదీప్ యాదవ్ (సీనియర్ డివిజనల్ ఇంజనీర్ కోఆర్డినేషన్), అసిస్టెంట్ స్పోర్ట్స్ M. హరనాథ్ (DFM), రాతీ ఐజుచీ (HQ)తో కలిసి డిఆర్ఎం అనూప్ కుమార్ స్పోర్ట్స్ మేళాకు సంబంధించిన జెర్సీలను విడుదల చేశారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ వాల్తేర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఎం అనుప్ సత్పతి మాట్లాడుతూ వాల్తేర్డివిజన్ లో నెలరోజులపాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమం.. ఇదే తొలిసారి కాబోతోందని, ప్రతి ఉద్యోగి ఈ మేళాలో పాల్గొనాల్సిందిగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. పురుషులకు ఫుట్బాల్, వాలీబాల్, అథ్లెటిక్స్, వెయిట్ లిఫ్టింగ్, టేబుల్ టెన్నిస్, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్, చెస్, క్యారమ్, క్రికెట్ పోటీలు ఉంటాయని, అలాగే మహిళలకు క్యారమ్, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్ రేస్, వికెట్ హిట్టింగ్, స్పీడ్ వాకింగ్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఉద్యోగులు. క్రీడా ప్రతిభను గుర్తించడానికి, ప్రోత్సహించడానికి అందరూ ఆహ్వానితులేనని అన్నారు.

## జిల్లాల పునర్విభజనతో మరింత అభివృద్ధి

**- గాజువాక కణితి రోడ్డులో వైసీపీ భారీ ర్యాలీ - 66వ వార్డు నుంచి తరలివెళ్లిన వందలాది కార్యకర్తలు**




గాజువాక :(విజయభాను న్యూస్) : జిల్లాల పునర్విభజనకు ముఖ్యమంత్రి జగన్ శ్రీకారం చుట్టిన నేపథ్యంలో సీఎంకు కృతజ్ఞతలు తెలియజేస్తూ గాజువాకలో వైసీపీ శ్రేణులు గురువారం భారీ ర్యాలీ బహిరంగ సభ నిర్వహించారు. తొలుత 66వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ కార్యాలయం నుంచి రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ గౌస్ అధ్యక్షతన వందలాదిగా వార్డు వైసీపీ నాయకులు మహిళలు కార్యకర్తలు, సచివాలయాల సిబ్బందితో ర్యాలీ ప్రారంభించి పాత గాజువాక మీదుగా కొత్త గాజువాక వరకు వెళ్లారు. అక్కడ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి 4 వార్డులకు సంబంధించి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశం లో నాగిరెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ,పరిపాలన గురుంచి ప్రజలకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొనన్నారు.

## ప్రతీ పంచాయతీ ప్రతీ గ్రామానికి చరవాణి టవర్ ఉండేటట్లు చూడాలి

అనంతగిరి విజయభాను న్యూస్, : ఏజెన్సీ 11 మండలాల్లో 651 జియో టవర్లు గాను, అనంతగిరి మండలంలో 78 జియో టవర్లు మంజూరయ్యాయని ఐటీడీఏ పీవో రోణంకి.గోపాలకృష్ణ ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని ప్రతీ పంచాయతీ ప్రతీ గ్రామానికి చరవాణి టవర్ ఉండేటట్లు చూడాలని ఉద్దేశ్యం తో భారత ప్రధాని నరేంద్ర మోదీ గారు మంజూరు చేశారు. అనంతగిరి మండలంలో 78 జియో టవర్ ప్రతి పంచాయతీ గాను 60 గడపలు నుండి 100 గడపలు వరకు ఉన్న ప్రతి గ్రామంలో జియో టవర్ ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ అనంతగిరి మండల ప్రధాన కార్యదర్శి శెట్టి. రాజు గారు మరియు మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి పాండవుల బంగారు నాయుడు మరియు కార్యకర్తలు వంతల.

అప్పన్న , మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు అడ్డారి. సోమరాజు. మండల గిరిజన మోర్చా అధ్యక్షుడు పాంగి. నాగేశ్వరావు, మండల నాయకుడు కాంబిడి. జనార్ధన్ మరియు కార్యకర్తలు CH. సింహాద్రి , రామకృష్ణ, రామ్మూర్తి, ప్రసాద్ ,రామ్మూర్తి ,కొనేపు చల్లయ్య తొందరగా జియో టవర్స్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నాము.

# దేశ ప్రగతికి విశ్వవిద్యాలయాలలో పరిశోధనలు

## గీతం టెక్నాలజీ సదస్సులో ఎన్ఎస్టిఎల్ డైరక్టర్



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : సాంకేతికంగా ప్రపంచం పురోభివృద్ది సాధిస్తున్న ప్రస్తుత పరిస్థితులలో దేశ ప్రగతికి విశ్వవిద్యాలయాలలో పరిశోధనలు కీలకంగా మారాయని ఎన్ఎస్టిఎల్ డైరక్టర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గురువారం తేది: నిర్వహించిన "భారత్ -2022" అంతర్జాతీయ సాంకేతిక సదస్సును ఆయన ముఖ్యఅతిథిగా హజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఇస్రో, డిఆర్‌డిఓ సహ ఎన్ఎస్టిఎల్ వంటి కేంద్ర పరిశోధన సంస్థలు విశ్వవిద్యాలయాలతో కలిసి నూతన ఆవిష్కరణలపై దృష్ఠి సాధిస్తున్నాయని వెల్లడించారు. ప్రభుత్వ నూతన విధానాలు ప్రకారం రక్షణ రంగంలో పరిశోధనలకు ప్రైవేటు భాగస్వామ్యానికి ప్రాధాన్యత పెరిగిందన్నారు. ఇటీవలె కేంద్ర ప్రభుత్వం సెమీకండక్టర్‌ల తయారీ పరిశ్రమలను ప్రోత్సహిచడానికి రూ.76 వేల కోట్ల రూపాయలు కేటాయించిందని తద్వారా యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి మూడు సంవత్సరాలకు నూతన విజ్ఞానం వచ్చి చేరుతోందని, నిరంతర అధ్యయనం ద్వారానే నైపుణ్యాలు మెరుగవుతాయన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు తాము చదివే సబ్జెక్టులకు మాత్రమే పరిమితం కాకుండా బహుముఖ ప్రజ్ఞను పెంచుకోవాలన్నారు. ప్రముఖ ఐటి సంస్థ యాక్సెంచూర్ మేనేజింగ్ డైరక్టర్ జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కోవిడ్-19 తరువాత ప్రపంచ వ్యాప్తంగా అన్ని కంపెనీలు తమ టెక్నాలజీల సామర్థ్యాన్ని పెంచుకుంటున్నాయని తెలిపారు. గ్రీన్ సాఫ్ట్‌వేర్ విధానాలను ఐటి కంపెనీలు అమలు చేస్తున్నాయన్నారు. ప్రతి రోజు సాంకేతికంగా మార్పులు సంభవిస్తున్న ప్రస్తుత కాలంలో విద్యార్థులు, అధ్యాపకులు నిరంతర అధ్యయనంతో ముందుకు సాగాలని సూచించారు.

కార్యక్రంలో గీతం అకడమిక్ ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్‌వారియర్, ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ సి.విజయశఖర్, ఇఇసిఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ జె.బి.సెవెన్త్‌లైన్, సిఎస్ఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఆర్.శిరీష, ఐఇఇఇ విశాఖ చాప్టర్ అధ్యక్షులు ప్రొఫెసర్ ఎస్.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. సదస్సులో వివిధ దేశాలకు చెందిన సాంకేతిక నిపుణులు ప్రసంగించారు.

# సాగరమాల ప్రాజెక్టు ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు

## - నగర పరిధిలో ఉన్న కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వ ప్రతినిధులతో సమావేశం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : 2015 మార్చ్ 25న సాగరమాలా కాన్సెప్ట్ ను కేంద్ర కేబినెట్ ఆమోదించింది. ఇందులో భాగంగా 14500 కిలోమీటర్ల మేర జలరవాణా, 7500 కిలోమీటర్ల తీర ప్రాంతాన్ని జాతీయ బృహత్ ప్రణాలికలో భాగంగా అభివృద్ది చేసేందుకు సంకల్పించారు. ఈ బృహత్ ప్రణాలికను 2016 ఏప్రిల్ 14న జరిగిన సముద్రయాన సమ్మిట్ లోప్రధాని నరేంద్ర మోడి విడుదల చేశారు. సాగరమాలా ప్రాజెక్టును ప్రవేశపెట్టి 7 ఏళ్లు గడిచిన సందర్భంగా వివిధ కార్యక్రమాలను కేంద్ర పోర్టు షిప్పింగ్ జలరవాణా మంత్రిత్వ శాఖ రూపొందించింది. కేంద్ర మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు విశాఖపట్నం పోర్టు అధారిటీ పలు కార్యక్రమాలను చేపట్టింది.

ఈ కార్యక్రమాల నిర్వహణలో భాగంగా పోర్టు అధారిటీ వాటాదారులతో సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో భాగంగా విశాఖ పరిధిలో ఉన్న పలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన ప్రతినిధులను పోర్టు ఆహ్వానించింది. సాగరమాల ప్రాజెక్టుపై వారితో చర్చించింది. ఈ కార్యక్రమంలో భారతీయ రైల్వేస్, ఫిషరీస్ డిపార్ట్ మెంట్, పిపిపి ఆపరేటర్లు, వాటాదారుల యూనియన్ ప్రతినిధులు , కంటైనర్ లైనర్స్, సెమ్స్, రాష్ట్ర పర్యాటక శాఖ, బాల్మర్ లారీ అండ్ కో సంస్థల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

ముందుగా పోర్టులో జరుగుతున్న కార్యకలాపాలకు సంబంధించిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోర్టు చైర్మన్ వారికి వివరించారు.సరుకు రవాణా, ఎగుమతులు దిగుమతులు, విశాఖ పోర్టులో ఉన్న వాణిజ్య అవకాశాలు, మౌలిక వసతులు, సాగరమాల కింద చేపట్టిన ప్రాజెక్టులు వంటి వాటిని వివరించారు.

ఈ కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దూబే, కార్యదర్శి వేణుగోపాల్, పోర్టు విభాగాధిపతులు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పరిశరాల శుభ్రత తోనే సురక్షిత నగరం సాధ్యం

**- స్వచ్ఛ సర్వేక్షన్ -22 ఫీడ్ బ్యాక్ లో విశాఖ మొదటి స్థానంలో ఉంది**

**- ఫీడ్ బ్యాక్ శాతం 5 నుండి 10 లక్షలకు పెంచాలి - జీవీఎంసీ 14 వ వార్డు క్షేత్రస్థాయి పర్యటనలో జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీశ**



సీతమ్మధార (విజయభాను న్యూస్) : పరిసరాల పరిశుభ్రతతోనే సురక్షిత నగరం సాధ్యమని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ పేర్కొన్నారు. గురువారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జోన్-3, 14వ వార్డు పరిధిలోని ఎన్‌ఆర్ఐ హాస్పిటల్, సీతమ్మధార, రామకృష్ణ నగర్, బిలాల్ కాలనీ, ఏఎస్ఆర్ నగర్ తదితర ప్రాంతాలలో నెడ్ క్యాప్ చైర్మన్, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు, కార్పొరేటర్ కె. అనిల్ కుమార్ రాజుతో పర్యటించారు. స్వచ్ఛ సర్వేక్షన్ -22 ఫీడ్ బ్యాక్ పై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత పై స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. విధినిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సత్కరించారు. అనంతరం స్థానిక ప్రజలకు డెస్ట్ పిన్ లను అందజేసారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ లక్ష్మి శ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్- 2022లో మొదటి ర్యాంకే లక్ష్యంగా పని చేయాలని అధికారులను ఆదేశించారు. అందుకు ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, ఆర్డబ్ల్యూఎస్, ఎన్జీవోస్, నగర పౌరుల సహాయ సహకారాలు తీసుకోవాలని తెలిపారు. సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో ప్రస్తుతం ముందంజలో ఉన్నప్పటికీ ఇదే ముందంజ ఇకమీదట కూడా కొనసాగించాలని అందుకు ప్రతి కార్యదర్శి, వాలంటీర్లు, అధికారులు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సిటిజన్ ఫీడ్ బ్యాక్ పై ప్రజలకు అవగాహన కల్పించి, ప్రతి ఒక్క వాలంటరీ, కార్యదర్శి 200 మందికి సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో అవగాహన కల్పించి, ఫీడ్ బ్యాక్ లను చేయాలని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ - 22 ఫీడ్ బ్యాక్ లో విశాఖ నగరం 1 .5 లక్షల ఫీడ్ బ్యాక్ లో మొదటి స్థానంలో ఉందని అయితే ఇతర రాష్ట్రాల్లో పోటీ పడుతున్న నేపథ్యంలో దాదాపు 5 నుండి 10 లక్షల వరకు ఫీడ్ బ్యాక్ శాతం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సచివాలయ సిబ్బంది కృషి తో పాటుగా ప్రజలు స్వచ్ఛందంగా స్వచ్ఛ సర్వేక్షన్ - 22 ఫీడ్ బ్యాక్ లో పాల్గొనాలని ప్రజల సౌకర్యార్థం ఫీడ్ బ్యాక్ క్యూఆర్ కోడ్ ను అందుబాటులోకి తీసుకు వచ్చామన్నారు. వారం రోజుల గడువులో ఫీడ్ బ్యాక్ శాతం పూర్తి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమానికి హాజరైన ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె.రాజు మాట్లాడుతూ నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు జీవీఎంసీ అధికారులు చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ప్రస్తుతం అభివృద్ధిలో ముందున్న విశాఖ స్వచ్ఛ సర్వేక్షన్- 22 లో మొదటి స్థానం సాధిస్తే విశాఖ మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని అన్నారు. వార్డులో కాలువాలు, రోడ్లు మరమ్మతులకు గురయ్యాయని, వాటికి మరమ్మత్తులు చేపట్టాలని,





గెడ్డలో పూడికలను తీయించాలని స్థానిక కార్పొరేటర్ అనిల్‌కుమార్ రాజు తెలపగా కమిషనర్ ఈ సమ్యలు పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం వార్డు పరిధి లో సీతమ్మధార కొండవాలు ప్రాంతం ఎ.ఎస్.ఆర్ నగర్, బిలాల్ కోలని వద్ద 4 .98 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన మంచి నీటి కొళాయి లను జీవీఎంసీ కమిషనర్ లక్ష్మి శ చేతుల మీదుగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో సి.ఎం.హెచ్.ఓ శాస్త్రి, జీవీఎంసీ జోన్ -3 కమిషనర్ శివ ప్రసాద్ , జోన్ -3 సహాయక వైద్యాధికారి లక్ష్మి తులసి, ఏసీపీ వెంకటేశ్వరరావు, ఎస్.ఈ శివ ప్రసాద్ రాజు, వాటర్ సప్లై ఎ.ఈ రహీమ్, మలేరియా సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోర్ట్ చైర్మన్ తో నగర పోలీసు కమిషనర్ భేటీ



విశాఖ సిటీ (విజయభాను న్యూస్) : విశాఖపట్నం పోర్టు అధారిటీ చైర్మన్ రామమోహనరావు ని విశాఖ నగర పోలీసు కమీషనర్ శ్రీకాంత్ మర్యాద పూర్వకంగా కలిశారు. విశాఖలో పరిస్థితులు ఇతర అంశాలపై వారిరువురు కాసేపు ముచ్చటించారు. జిల్లాల పునర్విభజన తరువాత ఏపి ప్రభుత్వం పలువురు అధికారులను నూతన జిల్లాలకు కేటాయించింది. ఆ కోవలో శ్రీకాంత్ రెండు రోజుల క్రితం విశాఖకు బదిలీపై వచ్చారు. ఆదివారం నాడు సిపిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లాలోని సీనియర్ ఐఏఎస్ అధికారి అయిన పోర్టు చైర్మన్ ను ఆయన కలిశారు.

# విశాఖ ఎన్ఐఓ లేబొరేటరీ నిర్మాణంలో జాప్యం

## - రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

న్యూఢిల్లీ (విజయసాయిరెడ్డి) :: విశాఖపట్నంలోని రిషికొండలో తలపెట్టిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ (ఎన్ఐఓ) లేబరేటరీ నిర్మాణంలో అసాధారణ జాప్యం జరుగుతున్న విషయం వాస్తవమేనని సైన్స్, టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అంగీకరించారు. రాజ్యసభలో గురువారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ జాప్యానికి కారణాలను వివరించారు. ఎన్ఐఓ లేబరేటరీ నిర్మాణానికి కోస్టల్ రెగ్యులేషన్ జోన్ అనుమతి సాధించడంలో జాప్యం జరిగిందని చెప్పారు. అలాగే స్కీమ్‌లకు తుది రూపం ఇవ్వడంలో, ఇతర పాలనాపరమైన అనుమతులు పొందడంలో జాప్యం జరిగినట్లు తెలిపారు. లేబరేటరీ భవన నిర్మాణానికి సంబంధించిన భవనాల ఆకృతులను రూపొందించేందుకు భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) సంస్థను ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్(పీఎంసీ)గా ఎంపిక చేసి 2009లో పనిని అప్పగించడం జరిగింది. పీఎంసీ 30 కోట్ల రూపాయల ప్రాథమిక అంచనా వ్యయంతో లేబరేటరీకి సంబంధించిన భవనాల డ్రాయింగ్‌లను సమర్పించింది. కాంట్రాక్ట్ బాధ్యతల ప్రకారం ఎన్ఐవో క్యాంపస్‌కు సంబంధించి ప్లానింగ్, డిజైనింగ్, ఎగ్జిక్యూషన్ పనులను పీఎంసీనే చేపట్టాలి. కానీ ఒప్పందంలోని బాధ్యతలను అది నేరవేర్చనందున ఎన్ఐఓ క్యాంపస్ నిర్మాణంలో తీవ్ర జాప్యం జరిగింది. అందువలన బీఎస్ఎన్ఎల్‌కు అప్పగించిన పీఎంసీ కాంట్రాక్ట్‌ను రద్దు చేయడానికి ఉభయుల మధ్య అంగీకారం కుదిరిందని మంత్రి తెలిపారు.

ఈ ఒప్పందం రద్దు అయిన వెంటనే ప్రభుత్వం కొత్త పీఎంసీకోసం టెండర్‌ను పిలుస్తుంది. కొత్త పీఎంసీకి పనులు అప్పగించిన తర్వాత ఆరు మాసాల్లో పాలనాపరమైన, ఆర్థిక అనుమతులు పొందగలమని భావిస్తున్నట్లు మంత్రి చెప్పారు. క్యాంపస్, భవనాల నిర్మాణం ప్రారంభమైన తర్వాత 18 మాసాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి చెప్పారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com